www.kalamdaily.com

కలం

ప్రజల గళం...

శుక్రవారం
06-02-2026

Follow on:
Kalamtelugu

360° SINGLE PAGE TOPIC

టీ20 వరల్డ్ కప్

సిక్సర్ల మోతకు.. వికెట్ల వేటకు.. రికార్డుల ఆటకు టైమొచ్చింది! నెలరోజులు ఫుల్ జోష్! క్రికెట్ అభిమానులకు పండుగ. టీ20 వరల్డ్ కప్ ఫిబ్రవరి 7న మొదలు.. మార్చి 8న ఫైనల్. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. 55 మ్యాచ్‌లతో హోరెత్తించనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న టీమిండియా సరికొత్త చరిత్ర సృష్టించనుందా? అభిషేక్ శర్మ షేక్ చేయనున్నాడా? తిలక్ వర్మ రఫ్ఫాడిస్తాడా? రో–కో లేని లోటును వీళ్లు భర్తీ చేస్తారా? బుమ్ బుమ్ బుమ్రా.. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి మ్యాజిక్ చేస్తారా?! ఇంగ్లండ్, వెస్టిండీస్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా వంటి ఫేవరేట్ టీమ్స్ పరిస్థితి ఏమిటి?! టీ 20 వరల్డ్ కప్‌పై కలం 360 డిగ్రీస్ ప్రత్యేక కథనం..

- తెలంగాణ బ్యూరో, కలం

గెట్ రెడీ

టీ20 వరల్డ్ కప్ టైమ్ ఆగయా.. ఇండియా, శ్రీలంక వేదికగా క్రికెట్ ఫీస్ట్

30 రోజులు.. 55 మ్యాచ్‌లు

ఈ నెల 7నుంచి మొదలయ్యే టీ 20 వరల్డ్ కప్ లో మొత్తం 55 మ్యాచ్ లు ఉంటాయి. ఇండియాలో 33 మ్యాచులు ఆడుతారు. ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, కోల్‌కతా, చెన్నై వేదికలు కానున్నాయి. శ్రీలంకలో 22 మ్యాచ్ లు ఆడుతారు. కొలంబోలోని రెండు, కాండీలోని ఒక స్టేడియంలో ఈ మ్యాచ్ లు నిర్వహిస్తారు. సెమీ ఫైనల్స్ ముంబై, కోల్‌కతా వేదికగా జరుగుతాయి. ఫైనల్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతుంది. ఒకవేళ శ్రీలంక జట్టు ఫైనల్‌కు చేరితే.. మాత్రం అది కొలంబోలో జరిగే చాన్స్ ఉంది.

టీమిండియా స్క్వాడ్:

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్, శివం దుబే, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్, జస్ప్రిత్ బుమ్రా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్.

10 ఏండ్ల తర్వాత ఆతిథ్యం

టీ20 వరల్డ్ కప్-2026ను ఇండియా, శ్రీలంక కలిసి ఆతిథ్యం ఇస్తున్నాయి. ఇండియాలో టీ20 వరల్డ్ కప్ నిర్వహించడం ఇది రెండోసారి. మొదటిసారి 2016లో ఆతిథ్యం ఇచ్చింది. 2021 కప్‌కు ఇండియా 'అధికారిక హోస్ట్' అయినప్పటికీ.. కరోనా కారణంగా ఆ టోర్నీ యూఏఈ, ఒమన్‌లో జరిగింది.

టీ20 పుట్టింది ఇలా..

2002లో బెన్సన్ అండ్ హెడ్జెస్ కప్ ముగిసిన తర్వాత దాని స్థానంలో కొత్తగా మరొక వన్డే పోటీని నిర్వహించాల్సిన ఆలోచన ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుకు వచ్చింది. ప్రేక్షకుల్లో ఆదరణ పెంచేందుకు, స్పాన్సర్ షిప్‌లను ఆకర్షించేందుకు, యూత్‌లో మరింత క్రికెట్ క్రేజ్‌ను పెంచేందుకు ఆలోచించింది. అందులో భాగంగా ఇన్నింగ్స్‌కు 20 ఓవర్లతో మ్యాచ్ పెట్టాలనుకుంది. అలా 2003 జూన్ 13న ఇంగ్లండ్‌లో కౌంటీ జట్ల మధ్య తొలి టీ20 జరిగింది.

- మొదటి టీ20 వరల్డ్ కప్ 2007లో సౌతాఫ్రికా వేదికగా జరిగింది. ఈ టోర్నీలో పాకిస్తాన్‌పై భారత్ గెలిచి తొలి టీ20 వరల్డ్ కప్ అందుకుంది.
- 2024లో వెస్టిండీస్ – అమెరికా వేదికగా జరిగిన వరల్డ్ కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజేతగా భారత్ నిలిచింది. ఇందులో ప్రత్యర్థి జట్టు సౌతాఫ్రికా. నాడు డేవిడ్ మిల్లర్ కొట్టిన సిక్సర్‌ను బౌండరీ లైన్ వద్ద భారత ఆటగాడు సూర్యకుమార్ క్యాచ్ పట్టడం ఓ మెమొరబుల్. ఆ క్యాచ్ మ్యాచ్‌ను ఇండియా వైపు టర్న్ చేసింది.
- రెండేండ్లకోసారి జరిగే ఈ టీ20 వరల్డ్ కప్‌లో 2009, 2010లో పదినెలల గ్యాప్ లోనే రెండుసార్లు జరిగింది. దీనికి కారణం ఇతర టోర్నీల షెడ్యూలే. 2010 నుంచి మాత్రం వరుసగా రెండేండ్లకోసారి టీ20 వరల్డ్ కప్ నిర్వహిస్తున్నారు.

డిఫెండింగ్ ఛాంప్‌గా టీమిండియా

2026 టీ20 వరల్డ్ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో టీమిండియా బరిలోకి దిగుతున్నది. 2024లో వెస్టిండీస్ వేదికగా జరిగిన ఫైనల్‌లో సౌతాఫ్రికాను ఓడించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా, అది కూడా సొంతగడ్డపై ఆడుతుండటంతో ఇండియా 'హాట్ ఫేవరెట్'గా ఉంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా ప్రస్తుతం ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, న్యూజిలాండ్ టీమ్ లు కూడా ఫేవరేట్ లిస్టులో ఉన్నాయి.

'రో-కో' లేకుండానే..!

రో-కో (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ) లేకుండా టీమిండియా జట్టు టీ20 వరల్డ్ కప్ బరిలోకి దిగుతున్నది. 2024 జూన్ 29న ఇద్దరూ టీ20 ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పారు. బార్బడోస్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో సౌతాఫ్రికాను ఓడించి ఇండియా ఛాంపియన్‌గా నిలిచిన కొద్దిసేపటికే ఇద్దరూ తమ రిటైర్మెంట్ ప్రకటించారు.

టీ20 వరల్డ్ కప్ 2026 .. షెడ్యూల్

తేదీ	మ్యాచ్	వేదిక	టైమింగ్
ఫిబ్రవరి 7	పాకిస్తాన్ vs నెదర్లాండ్స్	కొలంబో	ఉదయం 11
ఫిబ్రవరి 7	వెస్టిండీస్ vs స్కాట్లాండ్	కోల్‌కతా	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 7	ఇండియా vs అమెరికా	ముంబై	రాత్రి 7
ఫిబ్రవరి 8	న్యూజిలాండ్ vsఆఫ్గనిస్తాన్	చెన్నై	ఉదయం 11
ఫిబ్రవరి 8	ఇంగ్లండ్ vs నేపాల్	ముంబై	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 8	శ్రీలంక vs ఐర్లాండ్	కొలంబో	రాత్రి 7
ఫిబ్రవరి 9	స్కాట్లాండ్ vs ఇటలీ	కోల్‌కతా	ఉదయం 11
ఫిబ్రవరి 9	జింబాబ్వే vs ఒమన్	కొలంబో	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 9	సౌతాఫ్రికా vs కెనడా	అహ్మదాబాద్	రాత్రి 7
ఫిబ్రవరి 10	నెదర్లాండ్స్ vs నమీబియా	ఢిల్లీ	ఉదయం 11
ఫిబ్రవరి 10	న్యూజిలాండ్ vs యూఏఈ	చెన్నై	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 10	పాకిస్తాన్ vs అమెరికా	కొలంబో	రాత్రి 7
ఫిబ్రవరి 11	సౌతాఫ్రికా vs ఆఫ్గనిస్తాన్	అహ్మదాబాద్	ఉదయం 11
ఫిబ్రవరి 11	ఆస్ట్రేలియా vs ఐర్లాండ్	కొలంబో	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 11	ఇంగ్లండ్ vs వెస్టిండీస్	ముంబై	రాత్రి 7
ఫిబ్రవరి 12	శ్రీలంక vs ఒమన్	కాండీ	ఉదయం 11
ఫిబ్రవరి 12	నేపాల్ vs ఇటలీ	ముంబై	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 12	ఇండియా vs నమీబియా	ఢిల్లీ	రాత్రి 7
ఫిబ్రవరి 13	ఆస్ట్రేలియా vs జింబాబ్వే	కొలంబో	ఉదయం 11
ఫిబ్రవరి 13	కెనడా vs యూఏఈ	ఢిల్లీ	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 13	అమెరికా vs నెదర్లాండ్స్	చెన్నై	రాత్రి 7
ఫిబ్రవరి 14	ఐర్లాండ్ vs ఒమన్	కొలంబో	ఉదయం 11
ఫిబ్రవరి 14	ఇంగ్లండ్ vs స్కాట్లాండ్	కోల్‌కతా	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 14	న్యూజిలాండ్ vs సౌతాఫ్రికా	అహ్మదాబాద్	రాత్రి 7
ఫిబ్రవరి 15	వెస్టిండీస్ vs నేపాల్	ముంబై	ఉదయం 11
ఫిబ్రవరి 15	అమెరికా vs నమీబియా	చెన్నై	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 15	ఇండియా vs పాకిస్తాన్	కొలంబో	రాత్రి 7
ఫిబ్రవరి 16	ఆఫ్గనిస్తాన్ vs యూఏఈ	ఢిల్లీ	ఉదయం 11
ఫిబ్రవరి 16	ఇంగ్లండ్ vs ఇటలీ	కోల్‌కతా	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 16	ఆస్ట్రేలియా vs శ్రీలంక	కాండీ	రాత్రి 7
ఫిబ్రవరి 17	న్యూజిలాండ్ vs కెనడా	చెన్నై	ఉదయం 11
ఫిబ్రవరి 17	ఐర్లాండ్ vs జింబాబ్వే	కాండీ	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 17	స్కాట్లాండ్ vs నేపాల్	ముంబై	రాత్రి 7
ఫిబ్రవరి 18	సౌతాఫ్రికా vs యూఏఈ	ఢిల్లీ	ఉదయం 11
ఫిబ్రవరి 18	పాకిస్థాన్ vs నమీబియా	కొలంబో	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 18	ఇండియా vs నెదర్లాండ్స్	అహ్మదాబాద్	రాత్రి 7
ఫిబ్రవరి 19	వెస్టిండీస్ vs ఇటలీ	కోల్‌కతా	ఉదయం 11
ఫిబ్రవరి 19	శ్రీలంక vs జింబాబ్వే	కొలంబో	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 19	ఆఫ్గనిస్తాన్ vs కెనడా	చెన్నై	రాత్రి 7
ఫిబ్రవరి 20	ఆస్ట్రేలియా vs ఒమన్	కాండీ	రాత్రి 7

20 జట్లు.. 4 గ్రూపులు

20 జట్లు క్రికెట్ సంగ్రామంలో పాల్గొంటున్నాయి. ఈ జట్లను 4 గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్‌లో ఐదు జట్లు ఉంటాయి.ఈ టోర్నీలో ఇటలీ జట్టు తొలిసారిగా ప్రపంచ కప్‌కు అర్హత సాధించింది.

గ్రూప్ ఏ	గ్రూప్ బీ	గ్రూప్ సీ	గ్రూప్ డీ
ఇండియా	ఆస్ట్రేలియా	ఇంగ్లండ్	సౌతాఫ్రికా
పాకిస్థాన్	శ్రీలంక	వెస్టిండీస్	న్యూజిలాండ్
అమెరికా	ఐర్లాండ్	స్కాట్లాండ్	ఆఫ్గనిస్తాన్
నెదర్లాండ్స్	జింబాబ్వే	నేపాల్	కెనడా
నమీబియా	ఒమన్	ఇటలీ	యూఏఈ

టీమిండియా గెలిస్తే.. ఖాతాలో 3 రికార్డులు!

టీమిండియాకు ఈ టీ20 వరల్డ్ కప్ వెరీ స్పెషల్! ఇప్పటి వరకు ఈ కప్‌ను రెండుసార్లు గెలుచుకున్న జట్లు వెస్టిండీస్, ఇంగ్లండ్, ఇండియా మాత్రమే. ఇందులో ఏ జట్టు కూడా వరుసగా రెండుసార్లు విజేతగా నిలవలేదు. ఏ జట్టు కూడా వాళ్ల సొంతగడ్డపై టోర్నీ జరిగినప్పుడు కప్ సాధించలేదు. ఈసారి ఇండియా కప్పు కొడితే మాత్రం.. మూడుసార్లు విజేతగా నిలిచిన చరిత్రతోపాటు వరుసగా రెండుసార్లు కప్ కొట్టిన రికార్డు, సొంత గడ్డపై టోర్నీని గెలుచుకున్న హిస్టరీ సొంతం అవుతుంది.

బంగ్లా సెల్ఫ్ గోల్.. స్కాట్లాండ్‌కు చాన్స్

ఇండియాలో తమ ప్లేయర్లకు భద్రత లేదంటూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు.. తమ మ్యాచ్‌లను కూడా శ్రీలంకకు మార్చాలని ఐసీసీని కోరింది. షెడ్యూల్ మార్చడం సాధ్యం కాదని ఐసీసీ నిరాకరించడంతో టోర్నీ నుంచి మొత్తానికి తప్పుకుంటున్నట్లు బంగ్లా ప్రకటించింది. ఆ స్థానంలో స్కాట్లాండ్ జట్టుకు (14వ స్థానం) చాన్స్ వచ్చింది.

టోర్నీ ఫార్మాట్

- ప్రతి జట్టు గ్రూప్ స్టేజ్‌లో తన గ్రూప్‌లోని మిగిలిన 4 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది.
- నాలుగు గ్రూపుల నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు (మొత్తం 8) సూపర్ 8లోకి వెళ్తాయి.
- సూపర్ 8 నుంచి టాప్ 4 జట్లు సెమీ ఫైనల్స్‌కు వెళ్తాయి. సెమీస్‌లో గెలిచిన 2 జట్లు ఫైనల్ ఆడుతాయి.

దాయాది పోరు లేనట్టేనా!

పాకిస్తాన్, ఇండియా జట్లు తలపడుతున్నాయంటే అది ముందునుంచే హైవోల్టేజీ మ్యాచ్‌గా హీట్ రాజేస్తుంది. ఈసారి వరల్డ్ కప్‌లో భారత్‌లో తాము ఆడబోమని, ఆ టీమ్‌తో కూడా ఆడబోమంటూ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. శ్రీలంకలో జరిగే మ్యాచ్‌లను మాత్రమే ఆడుతామని చెప్పింది. షెడ్యూల్ ప్రకారం.. గ్రూప్ స్టేజీలో భాగంగా ఈ నెల 15న టీమిండియాతో కొలంబో వేదికగా పాకిస్తాన్ ఆడాల్సి ఉంది. దాన్ని బాయ్ కాట్ చేస్తున్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ కూడా తెలిపారు. ఇదే జరిగితే.. రూల్స్ ప్రకారం ఇండియాకు 2 పాయింట్లు వస్తాయి.

- ఇండియా, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌కు చేరితే.. షెడ్యూల్ ప్రకారం తుది పోరు అహ్మదాబాద్‌లో జరగాలి. ఆ మ్యాచ్ ఆడేందుకు పాక్ ఒప్పుకున్నా.. ఇండియాలో కాకుండా కొలంబోలో జరగొచ్చు. దాన్నీ నిరాకరిస్తే భారత్‌ను విజేతగా ప్రకటిస్తారు.
- పాకిస్తాన్ టీమ్ గతంలోనే ఇలాంటి బెదిరింపులు చాలా చేసి చివరి నిమిషంలో ఆడింది. ఈ నెల 15న టీమిండియాతో జరిగే మ్యాచ్‌ను బాయ్ కాట్ చేస్తున్నట్లు పాక్ ప్రకటించినప్పటికీ అప్పటి వరకు ఏదైనా జరగొచ్చని క్రికెట్ వర్గాలు అంటున్నాయి.

రికార్డుల జాతర

టీ20 వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన చరిత్ర, అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన హిస్టరీ కింగ్ విరాట్ కోహ్లీ పేరు మీదనే ఉంది. 1,292 పరుగులు, 15 హాఫ్ సెంచరీలు చేశాడు. హాఫ్ సెంచరీల విషయంలో కోహ్లీ తర్వాత స్థానాల్లో రోహిత్ శర్మ (12), డేవిడ్ వార్నర్ (8) ఉన్నారు. అత్యధిక వికెట్లు తీసిన రికార్డు బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ (50 వికెట్లు) పేరు మీదుంది. 2007 నుంచి 2024 వరకు వరుసగా అన్ని వరల్డ్ కప్ లలో ఆడిన ఆటగాడిగానూ రికార్డుకెక్కాడు.

పాపం.. సఫారీలు!

సౌతాఫ్రికా జట్టు ఇప్పటి వరకు వన్డే, టీ20 వరల్డ్ కప్ గెలవలేదు. టీ20 వరల్డ్ కప్ (2024)లో ఒకసారి మాత్రమే ఫైనల్‌కు వెళ్లింది. ఇండియా చేతిలో 7 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇక వన్డే వరల్డ్ కప్‌లో 5 సార్లు (1992, 1999, 2007, 2015, 2023) సెమీ ఫైనల్స్‌కు వెళ్లి వెనుదిరిగింది. ప్రతిసారి గెలుపు ముంగిట బోల్తా పడటంతో సఫారీలకు 'చోకర్స్' అని ముద్రపడింది.

'సూపర్ 8' మ్యాచ్‌లు

గ్రూప్ స్టేజ్ నుంచి వచ్చిన 8 జట్లను మళ్లీ 2 గ్రూపులుగా (ఒక్కో గ్రూపులో 4 జట్లు) విభజిస్తారు. ఇక్కడ కూడా ప్రతి జట్టు తన గ్రూపులోని మిగిలిన 3 జట్లతో ఆడుతుంది. ఈ దశలో ఈ రెండు గ్రూపుల నుంచి టాప్-2 స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.

ఫిబ్రవరి 21	కొలంబో	రాత్రి 7	ఫిబ్రవరి 26	అహ్మదాబాద్	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 22	కాండీ	రాత్రి 3	ఫిబ్రవరి 26	చెన్నై	రాత్రి 7
ఫిబ్రవరి 22	అహ్మదాబాద్	రాత్రి 7	ఫిబ్రవరి 27	కొలంబో	రాత్రి 7
ఫిబ్రవరి 23	ముంబై	రాత్రి 7	ఫిబ్రవరి 28	కాండీ	రాత్రి 7
ఫిబ్రవరి 24	కాండీ	రాత్రి 7	మార్చి 01	ఢిల్లీ	మధ్యాహ్నం 3
ఫిబ్రవరి 25	కొలంబో	రాత్రి 7	మార్చి 01	కోల్‌కతా	రాత్రి 7

సెమీ ఫైనల్ -1	సెమీ ఫైనల్ -2	ఫైనల్
మార్చి 04	మార్చి 05	మార్చి 08
కోల్‌కతా/ కొలంబో	ముంబై	అహ్మదాబాద్ / కొలంబో
రాత్రి 7	రాత్రి 7	రాత్రి 7

కీలక జట్ల బలాబలాలు

టీమిండియాలో అభిషేక్ శర్మను పవర్ ప్లే మాస్టర్స్ అనొచ్చు. 190 ప్లస్ స్ట్రయిక్ రేటుతో దూసుకుపోతున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో టీమిండియాకు హైదరాబాదీ తిలక్ వర్మ వెన్నెముక. ఏ పిచ్‌పైనైనా యార్కర్లతో బ్యాటర్లను వణికించే బౌలర్ బుమ్రా, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టీమిండియాకు ప్లస్! ఆసీస్ లో హెడ్, మిచెల్ మార్ష్.. ఇంగ్లండ్ లో బ్రూక్, ఫిల్ సాల్ట్.. సౌతాఫ్రికాలో డికాక్, స్టబ్స్.. ఆఫ్గనిస్తాన్‌లో రషీద్ ఖాన్, గుర్బాజ్ అద్భుతంగా ఆడుతారు.